క్లుప్తంగా

నేడు మోరగుడిలో గడప గడపకు మన ప్రభుత్వం

జమ్మలమడుగు : మండలంలోని మోరగుడి గ్రామంలో సోమవారం ఉదయం రచ్చబండ వద్ద నుంచి నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పాల్గొంటారని ఎంపీపీ హరిత తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పులివెందుల పురోభివృద్ధికి సహకరించండి



డైరీ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : పట్టణం పురోభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక మానవత సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పులివెందుల పురోభివృద్ధి, పరిశుభ్రతకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తమ వంతు సహకారం అందించాలన్నారు. అందుకు తమ సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం మానవత సంస్థ నూతన డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డి.వి.కొండారెడ్డి, అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మానవత సభ్యులు, గువ్వ ల గంగాధర్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వీవీ లక్ష్మీసుధ పాల్గొని హోమియో వైద్యంపై అవగాహన కల్పించారు. పేద విద్యార్థి మల్యాల ఈశ్వర్‌కు రూ.6 వేలు నగదను ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మానవత జిల్లా అధ్యక్షుడు ఎస్వీ రమణారెడ్డి, చైర్మన్ రఘురామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి కల్లూరు గంగాధర్‌రెడ్డి, కార్యదర్శి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలి

చక్రాయపేట : జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని ప్రజలకు వివరించాలని మండల ఇన్‌చార్జివైఎస్ కొండారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నెరుసుపల్లె గ్రామానికి చెందిన గృహ సారథులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రజలను మీకు మేలు జరిగిఉంటేనే నన్ను ఆశీర్వదించండి అని బహిరంగంగా చెప్పలేదన్నారు. ఒక్క జగనన్న మాత్రమే అలా చెప్పాడన్నారు. జగనన్న వస్తేనే మళ్లీ సంక్షేమ పథకాలు వస్తాయని వేరే ఎవరు వచ్చినా పథకాలు నిలిపి వేస్తారనే విషయం ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, నెరుసుపల్లె సర్పంచు వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, పార్టీ నేతలు నారాయణరెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో రుగ్మతలు దూరం

ప్రొద్దుటూరు కల్చరల్ : నిత్యం ధ్యాన సాధన చేయడం ద్వారా మానసిక, శారీరక రుగ్మతలు తొలగిపోతాయని ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు దేవకీ మాతాజీ పేర్కొన్నారు. స్థానిక వసంతపేటలోని శ్రీ చౌడేశ్వరిదేవి తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో ఆదివారం ఓం మండలి శివశక్తి అవతార్ సేవాసంస్థాన్ ఆధ్వర్యంలో శివ భోలానాథుని సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ నిత్య జీవితంలో క్రమం తప్పకుండా ఓంకార ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని తొలగించుకుని ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఏకాగ్రతతో సవాళ్లను సులభంగా జయించవచ్చని పేర్కొన్నారు. జీవహింస మహాపాపమని, మాంసాహారం భుజించరాదని, శాఖాహారం తీసుకోవాలన్నారు. ధ్యానం ద్వారా మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని, తోటివారి పట్ల గౌరవంగా ప్రవర్తించాలన్నారు.

అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్ : ఉమ్మడిజిల్లాలో ప్రాక్టికల్ పేరుతో కొన్ని కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాయని, అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం కడపలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కొన్ని కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలకు చెందిన యాజమాన్యాలు ప్రాక్టికల్స్‌లో మార్కులు వేయిస్తామని మాయ మాటలు చెప్పి విద్యార్థుల నుంచి 1500 నుంచి 2 వేలు వరకు డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు.

పర్యవేక్షణతో విషయ పరిజ్ఞానం పెరుగుతుంది



గ్రామ పటం ద్వారా రైతుకు అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ విద్యార్థినులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ విద్యార్థినులు

వల్లూరు: పర్యవేక్షణతో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని అగ్రికల్చర్ విద్యను ఎంచుకున్న విద్యార్థినులు అంటున్నారు. వారు మక్కువతో అగ్రికల్చర్ విద్యను ఎంచుకుని వ్యవసాయ కళాశాలలో పుస్తకాలు, అధ్యాపకుల ద్వారా నాలుగు సంవత్సరాలుగా విద్యను నేర్చుకున్నారు. కళాశాలతోపాటు క్షేత్రస్థాయిలో వివిధ రకాల పంటలకు సంబంధించి సాగు నుంచి కోతవరకు అవసరమైన పరిజ్ఞానంపై అవగాహన పెంచుకున్నారు. విద్యాభ్యాసం చివరిదశకు చేరు కున్న తరుణంలో ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా గ్రామాల బాట పట్టారు. రైతులకు పంటల సాగులో తాము నేర్చుకున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెళకువలను గురించి వివరిస్తూ, వారి అనుభవాల నుంచి మరింత పరిజ్ఞానాన్ని



మందుల పిచికారి గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ..

సమకూర్చుకుంటున్నారు.

- మహా నందిలోని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినుల బృందం గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ పథకంలో భాగంగా ప్రాజెక్ట్ వర్క్‌కు గానూ వల్లూరు మండలంలోని దుగ్గాయపల్లె గ్రామాన్ని ఎంచుకున్నారు. గత 90 రోజులుగా గ్రామంలోనే వుంటూ దుగ్గాయపల్లె, పెద్దపుత్త గ్రామాల్లోని రైతులకు వివిధ రకాల పంటల సాగులో యాజమాన్య పద్ధతులను గురించి, విత్తన ఎంపిక నుంచి కోత వరకు అవసరమైన వివిధ రకాల సూచనలు, సలహాలను అందిస్తున్నారు. ఇందులో వారికి తెలియని విషయాలను రైతుల నుంచి అనుభవ పూర్వకంగా తెలుసుకుంటున్నారు. ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల పర్యవేక్షణలో విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుని ఫీల్డ్‌లోఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. రైతులకు నిత్యం అందుబాటులో వుంటూ ఆధునిక వ్యవసాయ సాగు గురించి, సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పిస్తున్నారు.
- గ్రామ పటాన్ని చిత్రీకరించి సోషల మ్యాపింగ్ ద్వారా వివిధ వనరుల వినియోగం గురించి అవగాహన కల్పించారు. ప్రతి సోమవారం క్రమం తప్పకుండా వ్యవసాయ సాగుకు సంబంధించి ఒక కొత్త అంశాన్ని గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థుల బృందం సాగైన పంటలను నిత్యం పరిశీలిస్తూ అవసరాన్ని బట్టి సూచనలు అందిస్తున్నారు. వరి, వేరు శనగ, బుడ్డ శనగ, మినుము తదితర పంటల సాగులో విత్తన ఎంపిక, విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల గుర్తింపు, మందుల పిచికారి తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు.

ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను మరింత పెంచుకున్నాము



ఆర్‌ఏడబ్ల్యూఈపీ వలన ఇప్పటి వరకు మేము పుస్తకాల్లో చదివిన అంశాలను రైతులతో పంచుకున్నాము. వారి నుంచి ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకున్నాము. నిత్యం పంట పొలాలను పరిశీలించడం ద్వారా సమ్యలను గుర్తించి ఏరువాక కేంద్రం, కృషి విజ్ఞాణ కేంద్రాలకు తెలిపి వారి సలహాల మేరకు రైతులకు అవసరమైన సూచనలు అందించాము. రైతుల నుంచి కొత్త విషయాలను నేర్చుకున్నాము. –లావణ్య, అగ్రికల్చర్ విద్యార్థిని

పేదల పెన్నిధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పులివెందుల రూరల్ : పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి పేదల పెన్నిధైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత ఎవరికి లేదని నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్ అన్నారు. ఆదివారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ కుటుంబానికి బద్ధ శత్రువులైన టీడీపీ, కాంగ్రెస్‌లతో జతకట్టిన కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలుకు వైఎస్సార్‌సీపీని విమర్శించే అర్హత లేదన్నారు. ఏపీ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్, టీడీపీలే అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలే ఆయనకు శ్రీరామరక్షగా పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అచ్చివెళ్లి గంగమ్మకు ప్రత్యేక పూజలు

పులివెందుల రూరల్ : మండలంలోని అచ్చివెళ్లి గంగమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా అచ్చివెళ్లి గంగమ్మతల్లి ఎంతో ప్రసిద్ధి గాంచింది. అమ్మవారిని దర్శించుకునేందుకు కడప, కర్నూల్, అనంతపురం, జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను భక్తులకు అందచేశారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం



ఆర్టీపీపీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. అదివారం మండలంలోని డాక్టరు ఎంవీఆర్ ఆర్టీపీపీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకోవాల ని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి ఆ పథకం యొక్క పూర్తి సమాచారాన్ని వివరించాలన్నారు. ద గ్గరుండి పథకాలకు దరఖాస్తు చేయించాలని సూ చించారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకా లు అందించే బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఉప మండలాధ్యక్షుడు పొన్న శ్రీను, ఆర్టీపీపీ, కలమల్ల పార్టీ నాయకులు, యూనియన్ నాయకులు ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కమలాపురం : స్థానిక సీఎస్ఐ చర్చి మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం కడప నగరానికి చెందిన డాక్టర్ మోహన్స్ డయాబెటీస్ సూపర్ స్పెషాలిటీస్ సెంటర్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని చర్చి ఫాస్టర్ భరత్ హెరాల్డ్ ప్రత్యేక ఆరాధన నిర్వహించి ప్రారంభించారు. శిబిరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 150 మంది రోగులను ఆ ఆసుపత్రి వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చర్చి సంఘ సభ్యులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలి



సిద్ధం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి

కడప కార్పొరేషన్ : రాబోవు ఎన్నికల యుద్ధానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కమలాపురం శాసనసభ్యుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఫాతిమా కళాశాల సమీపంలోని మహాలక్ష్మి కల్యాణ మండపంలో కమలాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వందకు వంద శాతం అమలు చేసిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంటికీ లక్ష నుంచి రూ.10 లక్షల వరకూ లబ్ధి చేకూరిందన్నారు. రూ.2.60 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరిందన్నారు. ఇంత పారదర్శకంగా పథకాల అమలు దేశంలో మరే ప్రభుత్వాలు చేయలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరికీ అధికారంలో భాగస్వామ్యం కలిప్పించి, కీలక పదవులు వారికే ఇచ్చారన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోవడానికి.. ప్రతిపక్షాలన్నీ ఏకమై ప్రభుత్వంపై బురదజల్లుతూ వస్తున్నాయన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా వైఎస్సార్‌సీపీ 175కు 175 సీట్లు సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని వివరించారు. అనంతరం సిద్ధం అంటూ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వీరారెడ్డి, మాచునూరు చంద్రారెడ్డి, రఘునాథరెడ్డి, జీఎస్ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, బంగారు నాగయ్య యాదవ్, శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నేటి నుంచి నల్లనమ్మ ఆలయ వార్షికోత్సవాలు

వీరపునాయునిపల్లె : మండలంలోని కీర్తిపల్లెలో సోమవారం నుంచి మూడు రోజులపాటు నల్లనమ్మ ఆలయ నాలుగవ వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకుడు విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం 5గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 4 గంటలకు 400లడుగులు ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలు, మంగళవారం ఉదయం 10 గంటలకు అమ్మవారికి బోనాల సమర్పణ, కుంకుమార్చన తదుపరి కీర్తిపల్లె గ్రామానికి చెందిన ఆడబిడ్డలకు వడిబియ్యం కార్యక్రమం, మధ్యాహ్నం 2 గంటలకు నల్లనమ్మ తల్లి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు అగ్నిగుండం ప్రవేశం, రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో చెక్కభజన కార్యక్రమం, బుధవారం ఉదయం 8 గంటలకు న్యూకేటగిరికి చెందిన వృషభరాజములచే బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. ప్రథమ రూ.50వేలు, ద్వితీయ రూ.40వేలు, తృతీయ రూ. 30వేలు ఉంటుందన్నారు. భక్తులకు మూడు రోజులు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులు పైస్థాయికి ఎదగాలన్నదే అకాంక్ష



పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

వేంపల్లె : ప్రతి విద్యార్థిపై స్థాయికి ఎదగాలన్నదే ఉపాధ్యాయుల అకాంక్ష అని ఉపాధ్యాయులు బాల కొండయ్య, మధుసుదన్‌రెడ్డి, జరినాగోస్‌లు తెలిపారు. ఆదివానం చైతన్య పాఠశాల 2000–01 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థికాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

వల్లూరు : అన్ని వర్గాల ప్రజల అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించి ప్రజల ఆర్థిక అభివృద్ధికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తిరిగి ఆయనను సీఎంగా చేసుకుంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి తెలిపారు. మండలంలోని దిగువపల్లె, మైసూరారెడ్డి కాలనీల్లో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను ఆరాతీశారు. ఆ పథకాలన్నీ కొనసాగాలంటే జగన్ సీఎం కావాల్సిన అవసరం వుందన్నారు. మనందరం కలసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.



దిగువపల్లెలో ఇంటింటి ప్రచారంలో మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు

కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, పార్టీ నేతలు ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, హరికేశవరెడ్డి, సర్పంచ్‌లు ఓబుల్‌రెడ్డి, కుళాయప్ప, సుబ్బారెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, నాగిరె డ్డి, శివారెడ్డి, నాగరాజారెడ్డి, ఖాసీం పీరా, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుమతీ శతకానికి ప్రత్యేక స్థానం

బద్వేలు అర్బన్ : తెలుగు సాహిత్యంలో శతకాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంటే.. అందులో బద్దెన కవి రచించిన సుమతీ శతకానికి మరింత ప్రత్యేక స్థానం ఉందని హంస అవార్డు గ్రహీత, ప్రముఖ అవధాన కవి డాక్టర్ నరాల రామారెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బద్దెన కవి విగ్రహాన్ని ఆదివారం డిప్యూటీ కలెక్టర్ ధర్మచంద్రారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి, జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్దెన కవి తన సుమతీ శతకం ద్వారా సరళమైన చిన్న పద్యాలలో చెప్పిన నీతులు తెలుగు వారి జీవితంలోను, తెలుగు భాషలోనూ భాగాలైపోయాయన్నారు. డిప్యూటీ కలెక్టర్ ధర్మచంద్రారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి, జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతో పాటు సాహిత్యం, ఆధ్యాత్మికత జోడించి నైతిక విలువలు పెంపొందించే విధంగా విద్యాబోధన ఉండాలన్నారు.

సంక్షేమ పథకాల ప్రదాత సీఎం వైఎస్ జగన్

కమలాపురం : దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని పథకాలను ఏపీలో అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ప్రదాతగా నిలిచారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ఆదివారం స్టార్ క్యాంపెయినర్ ఉత్తమారెడ్డి పర్యవేక్షణలో వైఎస్సార్ సీపీ నాయకులు సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పందిళ్లపల్లెలో ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. వారికి ఈ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ పథకాలన్నీ తిరిగి రావాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో తప్పని సరిగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ప్రజలకు వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇన్ని పథకాలు అమలు కావడం లేదని, కేవలం ఏపీలో మాత్రమే జగనన్న అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పరుగులు పెట్టాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఓబుల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, రఘునాథరెడ్డి, సాంబ శివారెడ్డి, జిలానీ బాషా, కమాల్ బాషా, విజేంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబులేసు, దాసరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పందిళ్లపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సేవలు అభినందనీయం

ప్రొద్దుటూరు కల్చరల్ : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికీ చేరవేయడంలో రామసేవకులు, భక్తుల సేవలు అభినందనీయమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతిరాల నాగార్జునరావు పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో ఆదివారం అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గ్రామ గ్రామం, వాడవాడలా తిరిగి ప్రజలకు శ్రీరాముని అక్షింతలు అందించిన రామ భక్తులను సన్మానించారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

'గడప గడపకు మన ప్రభుత్వం'లో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో దాదాపు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు సంతృప్తిగా అందుతున్నాయని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా అన్నారు. ఆదివారం స్థానిక 21వ డివిజన్‌లోని ద్వారకా నగర్, క్రిష్ణ మందిరం ప్రాంతాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని తెలుసుకున్నారు. ఇంకా అర్హులెవరికైనా పథకాలు అందలేదా అని ఆరాతీశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సందేశంతో కూడిన బుక్‌లెట్‌ను వారికి అందజేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని, వారి సంక్షేమం కోసం నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా.. ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సంవత్సరంలో ప్రతి నెల క్యాలెండర్ పద్ధతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకు చేర్చామన్నారు. గత ప్రభుత్వాలు అవ్వతాతల గురించి ఆలోచన చేయలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వారి ముఖంలో చిరునవ్వులు చూడాలని ప్రతినెల ఒకటో తేదీ ఉదయాన్నే తెల్లవారుజామునే ఇంటి తలుపుతట్టి పింఛన్లు అందజేసేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు.



ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

అర్హత ఉండి ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు కోల్పోయి ఉంటే.. వారి కోసం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హరూన్ గ్రూప్స్ ఎండీ అహ్మద్‌బాషా, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, 21 వ డివిజన్ కార్పొరేటర్ ఎం.సుజాత, ఇన్‌చార్జి ఎం.సుబ్బరాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బంగారు నాగయ్య యాదవ్, హఫీజుల్లా, షఫీ, త్యాగరాజు, ఎస్.సుబ్బా రెడ్డి, చెన్నయ్య, బాలక్రిష్ణారెడ్డి, తోట క్రిష్ణ, రామ్మోహన్‌రెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు.

శనగ కోతలు ప్రారంభం

పెద్దముడియం : రబీలో భాగంగా సాగు చేసిన శనగ పంట కోతలు ప్రారంభమయ్యాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన అక్టోబర్ మొదటలో కురిసిన మోస్తరు వర్షానికి మండలంలోని కొన్ని గ్రామాలలో రైతులు శనగ పంటను సాగు చేశారు. భూమిలో పదును లేకపోవడంతో మరికొందరు రైతులు శనిగ పంటను సాగుచేయలేదు. వర్షాభావ పరిస్థితుల వలన వర్షం కురవక తేమశాతం భూమిలో లేకపోవడంతో మొక్క ఎదుగుదల నిలిచిపోయింది. అయినా రైతులు వివిధ రకాల మందులు పిచికారి చేసినప్పటికీ పంట చేతికి వచ్చే సమయానికి ఎండుబారి పోయింది. కొందరు రైతులు కూలీలతో పంటను కోస్తుండగా మరికొందరు ఆధునిక యంత్రాలతో పంటను కోస్తున్నారు. యంత్రంతో కోత కోస్తే రూ.2000, కూలీలతో కోస్తే పంట నూర్పిడి వరకు రూ.5వేల పైగా ఖర్చు వస్తోంది. ఎకరాకు దిగుబడి కేవలం ఒక క్వింటా మాత్రమే వస్తుండటంతో గతంలో ఎన్నడూ లేనంతగా తీవ్ర నష్టాలను చూడాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న శనగలు



ఆధునిక యంత్రంతో శనగ పంటను కోస్తున్న దృశ్యం



నూర్పిడి చేస్తున్న కూలీలు